

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 456 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 6 ఆగస్టు 2025 | వెల : 4/-



## పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలి

- త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాం
- ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..
- ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.

# 60 కోట్ల పెన్షన్ రికవరీ

- చనిపోయిన వారి పింఛన్ల రికవరీ
- గత ఏడాది కాలంలో 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు
- రికవరీకి ప్రభుత్వం ఆదేశాలు
- ఈ మేరకు సంబంధిత అధికారులకు గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఆదేశాలు జారీ
- వృద్ధులు, ఇత రకేటగిరీల వారికిచ్చే రూ.2,016 మొదలు.. దివ్యాంగులకు ఇచ్చే రూ.4,016 వరకు చనిపో యిన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఏడాది పాటు పింఛన్ మొత్తం జమ
- మరణించిన వారి బ్యాంక్ డెబి ట్ కార్డులను వారి కుటుంబీకులు ఉపయోగించి ఏటీఎంల నుంచి డబ్బు తీసుకున్నట్టుగా కూడా తేలింది



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సుమారు 28 వేల మందికి సంబంధించిన 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అలానే ఈ 28 వేల మంది పేర్లను పింఛన్ల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. ఎవరి పింఛన్లు రికవరీ చేస్తున్నారు.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు కథేంటో తెలుసుకోవాలంటే తెలియాలంటే ఇది చదవాల్సిందే.తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వారందరికీ అందజేసిన పింఛన్లను రికవరీ చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో సుమారు 28 వేల మంది నుంచి.. - మిగతా3లో



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

- మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం
- మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరిక
- 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది.
- ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్

2



## రాహుల్ వ్యాఖ్యలు సరైనవే

- ఇండియా కూటమి పార్టీల నేతలు!
- రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మందలించిన సంగతి తెలిసిందే.
- జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని
- రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది.
- రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారు



## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు

- ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే.
- దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉంది
- స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది.
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

# ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం



- పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం
- ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం
- రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలి
- గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో 'కాళేశ్వరం' నివేదిక ద్వారా తెలిసింది: మంత్రి పొంగులేటి

ఖమ్మం

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు - మిగతా3లో



## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

- మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
- రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

- బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ఆద్వర్యం లో 300 మంది బిజెపి లో చేరిక
- బీజేపీ ఉద్యమాల ఫలితాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు
- ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్(పెద్దపల్లి)

పెద్దపల్లి జిల్లా విస్తృత స్థాయి కార్య కర్తల సమావేశంలో భాగంగా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో, బీఆర్ఎస్ కు చెందిన నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి గారు.. తన అనుచరులతో పాటు - మిగతా3లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



- గ్రామంపై విరిగిపడిన కొండచరియలు..
- 60 మంది గల్లంతు
- మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి.
- గ్రామం మొత్తాన్ని తుడిచిపెట్టాయి. ఇళ్లన్ని ధ్వంసమయ్యాయి.
- అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ముమ్మరం
- ఖీర్‌ఘడ్‌లో నీటి స్థాయిలు భారీగా పెరుగుతున్నట్లు ఉత్తరకాశీ పోలీసులు వెల్లడి

## యూపీఐ రికార్డు...

- ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది
- భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది



# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



**డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని ధరలీ గ్రామంలో జరిగిన భారీ క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వరదలు వచ్చాయి. మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి. ఈ ఘటన ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో సంభవించింది, దీనివల్ల గ్రామంలో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన భయానక వీడియోలను భారత సైన్యం విడుదల చేసింది. ఆగస్టు 5 మంగళవారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలోని హర్సిల్ సమీపంలోని ధరలీ గ్రామంలో, ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో ఈ క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ధరలీ గ్రామం గంగోత్రికి సమీపంలోని ఒక ముఖ్యమైన స్టాప్‌ఓవర్ గ్రామం, ఇక్కడ అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మరియు హోమ్‌స్టేలు ఉన్నాయి. ఈ ఘటన వల్ల భారీ వరదలు , మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల గ్రామంలోని ఇళు ్లు, దుకాణాలు , రోడ్లు పూర్తిగా నాశనమయ్యాయి. 20-25 హోటళ్లు మరియు హోమ్‌స్టేలు వరదల్లో కొట్టుకుపోయాయని చెబుతున్నారు. అందులో పర్యాటకులు ఎంత మంది ఉన్నారు అన్నదానిపై ఇంకా సమాచారం లేదు. వంద మంది వరకూ ఉండవచ్చని అంటున్నారు. గ్రామంలోని అనేక ఇళ్లు, దుకాణాలు, మౌలిక వసతులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత సైన్యం సూర్య కమాండ్ స్థానికులు రికార్డ్ చేసిన వీడియోలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. భారత సైన్యం ఐబెక్స్ బ్రిగేడ్, హర్సిల్‌లోని సైనిక శిబిరం నుంచి వెంటనే బయలుదేరి, ధరలీ గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్స్ ప్రారంభించింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ నుంచి 16 మంది సభ్యుల బృందం , 12వ బెటాలియన్ నుంచి మరో బృందం రెస్క్యూ కార్యకలాపాల కోసం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు 60 మందికిపైగా గల్లంతు అయ్యారని.. పేర్కొంటున్నారు. వీరిలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో తెలియలేదు. ఉత్తరకాశిలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్ గఢ్ నీటి మట్టం పెరగడం వల్ల, ధరాలిలో అపారనష్టం వాటిల్లిందని.. దీంతో పోలీసులు, ఎస్‌డిఆర్ఎఫ్, సైన్యం, ఇతర విపత్తు ప్రతిస్పందన బృందాలు సంఘటన స్థలంలో సహాయ కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయని.. ఉత్తరకాశి పోలీసులు తెలిపారు. ఉత్తరకాశిలో క్లౌడ్ బరస్ట్ సంఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆందోళన వ్యక్తంచేశారు. "ఉత్తరకాశిలోని ధరాలిలో క్లౌడ్ బస్ట్ సంఘటన గురించి నాకు సమాచారం అందింది? మేము ప్రజలను రక్షించడానికి కృషి చేస్తున్నాము. జిల్లా యంత్రాంగం అధికారులతో మాట్లాడాను." అని పుష్కర్ సింగ్ ధామి అని పేర్కొన్నారు. ఏపీలోని తిరుపతిలో ఉన్న ఆయన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. "ధరాలి (ఉత్తరకాశి) ప్రాంతంలో మేఘావృతం కారణంగా భారీ నష్టం సంభవించిందనే వార్త చాలా విచార కరం.. బాధాకరం. రాఆఖీఈ, ఔఆఖీఈ, జిల్లా యంత్రాంగం, ఇతర సంబంధిత బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నాయి. ఈ విషయంలో, నేను సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నాను.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ నుంచి మూడు బృందాలు, యు రెండు అదనపు బృందాలు షాస్త్రధర్ ఎయిర్‌స్ట్రిప్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఘటనను "అత్యంత బాధా కరం" అని స్పందించారు. రెస్క్యూ కార్యకలాపాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు చీలో పోస్ట్ చేశారు. ఆయన సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం ధామితో ఫోన్‌లో మాట్లాడారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 10 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది

# కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మహిళా సైనికురాలు



**చెన్నై:** ఓ మహిళా సైనికురాలు కన్నీరుమున్నీరలయ్యేలా విలపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'తాను దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తుండగా.. తన ఇంట్లో దొంగతనం జరిగిందని వాపోయారు. అగంతకులు తన పెళ్లికోసం కొనుగోలు చేసిన బంగారంతో పాటు ఇతర ఖరీదైన వస్తువులు దోచుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తమిళనాడులోని నారాయణపురం గ్రామానికి చెందిన కళావతి జమ్మూ కశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా.. జూన్ 24న నారాయణపురం తన గ్రామంలోని ఇంట్లో దొంగతనం జరిగింది. ఇదే విషయాన్ని కన్నీటి పర్యంతం అవుతూ ఓ వీడియో తీశారు. ఆ వీడియోలో వ్యవసాయం నిమిత్తం నాతల్లిదండ్రులు పొలానికి వెళ్లారు. ఆ సమయంలో అగంతకులు నా ఇంటి తాళం పగలగొట్టి, నా పెళ్లి కోసం దాచుకున్న ఆభరణాలన్నీ దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజైన జూన్ 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ జూన్ 25న ముఖ్యమంత్రి భద్రతా విధుల్లో ఉన్నారని ఎవరూ దర్యాప్తుకు రాలేదు. తర్వాత వేలిముద్రలు సేకరించి జూన్ 28న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు'అని కళావతి వీడియోలో పేర్కొన్నారు. ఆ వీడియో వైరల్‌గా మారింది. సైనికురాలి వీడియోను తమిళనాడు బీజేపీ నేత అన్నామలై షేర్ చేస్తూ డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని కాపాడే సైనికురాలి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అయితే,ఆ వీడియోపై వెల్లూరు జిల్లా పోలీసులు స్పందించారు. జూన్ 24న కళావతి తండ్రి కుమారసామి తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, కళావతి పెళ్లి కోసం పక్కన ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.50,000 నగదు, ఒక పట్టు చీర దొంగతనం జరిగింది. జూన్ 25న భారతీయ న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, వేలిముద్రల నమూనాలు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించామని పోలీసులు తెలిపారు. అనుమానితుల సెల్‌ఫోన్ కాల్ డేటా రికార్డులను తిరిగి పొందడానికి వారు టవర్ డంప్ టెక్నాలజీని కూడా ఉపయోగించారు. జూన్ 29న, ఫిర్యాదుదారుడు తన ప్రకటనను సవరించి దొంగిలించబడిన ఆభరణాల బరువు 22.5 తులాలని చెప్పినట్లు తెలిసింది. ఈ వివాదంలో నిజమెవరిదో తేలాలంటే, విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

# ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు



**కీవ్:** రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయని వ్యాఖ్యానించారు. వీరందరిపై తమ సైన్యం పోరాటం చేస్తోందని జెలెన్‌స్కీ చెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా ట్విట్టర్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి. ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు. చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్తాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా దేశ దళాలు గుర్తించాయి. ఇందుకు ఉక్రెయిన్ సైన్యం నుంచి ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే, వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. మరోవైపు.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ ఖండించింది. ఆయన ఆరోపణలు నిరాధారమైనవి అం టూ పాక్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెలెన్‌స్కీ ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో వీటిపై తగిన ఆధారాలు చూపించేందుకు ఉక్రెయిన్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇక, ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున చైనా పౌరులు పాల్గొంటున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే, వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది. మరోవైపు.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించింది. రష్యాకు ఆయుధాలను, సైనికులను పంపిస్తోంది.

## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం?రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం




**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023-24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024-25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

## యూపీఐ రికార్డు...

**ముంబై :** జిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావాదేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా, వాటి మొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు. యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్నప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థలు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత



జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా ఆయన పనిచేశారు. ఆయన జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలోనే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ఆ తర్వాత ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. తర్వాత అక్టోబర్ 2022 వరకూ మేఘాలయ గవర్నర్‌గా పని చేశారు. సత్యపాల్ మాలిక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కిష్టార్‌లోని కిరు జలవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రం టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కోసం పటేల్ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన ఫైల్‌ను ఆమోదించేందుకు రూ.300 కోట్లు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.

సూర్య


# రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

-మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 300 మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారికి రాంచందర్ రావు కండువా కప్పి బిజెపి పాఎర్టి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ అవినీతి పాలనను చూసారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను కూడా చూశారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయలేదు. గతంలో బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో మాత్రమే బిజెపి ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నిరంతరం పోరాటం చేసింది. కానీ ఆ పోరాటాల ఫలితాలను కాంగ్రెస్ పార్టీ పొంది, ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన యాతన అనుభవిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయం చేసేవారు అధికంగా ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించిన ఎరువులను రాష్ట్రానికి అందిస్తోంది. ఎక్కడా ఎరువుల కొరత లేదు.2024?25 రబీ సీజన్‌లో రాష్ట్రానికి అవసరమైన యూరియా పరిమాణం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది. అంటే అవసరానికి మించి అధికంగా ఇచ్చింది.అయినా కూడా రాష్ట్రంలో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కి చేరుతున్నాయి. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల జరుగుతోంది.ఎరువుల దుకాణాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ లేదు. మానిటరింగ్ లేకపోవడం, వ్యవసాయ శాఖ అలసత్వం, బ్లాక్ మార్కెట్ నిరోధించడంలో విఫలమవడం ప్రధాన కారణాలు.బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇస్తూ దళారులకు సహకారం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.రైతులకు యూరియా కొరత తీరేందుకు రూ. 6300 కోట్ల వ్యయంతో కేంద్రం రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభించింది. పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ. 20 వేల కోట్ల అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆగస్టు 2న పీఎం కిసాన్ 20వ విడత నిధులుగా దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 20,500 కోట్లు నేరుగా జమచేయడం జరిగింది.ఎన్టీపీసీ ద్వారా 2600 మెగావాట్లతో పాటు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ద్వారా 4310 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదే.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి జిల్లాను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పింది. కానీ గత 19 నెలల పాలనలో ఈ జిల్లాను పూర్తిగా విస్మరించింది. అందువల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని క్షమించరు.రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక మాటతప్పింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున తాత్కాలికంగా రెండు విడతల్లో కేవలం రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిపోయింది. మరోవైపు కేంద్రం మాత్రం వేలకోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తోంది.మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని ఆయా కంపెనీలకు చెల్లించి రైతులకు తక్కువ ధరకు ఎరువులు అందిస్తోంది. ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్రంలో మాత్రం బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు తరలిస్తూ ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమవుతోంది.కాంగ్రెస్ పార్టీ కేవలం కులాలు, మతాలతో రాజకీయం చేస్తోంది. ప్రజల సంక్షేమం వైపు అసలు దృష్టి లేదు.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ విడుదల చేసింది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇప్పుడు ఆ 42% బీసీ రిజర్వేషన్లలో 10% మతపరమైన ముస్లింల రిజర్వేషన్లను చేర్చే ప్రయత్నం చేస్తోంది.బీసీలకు న్యాయం చేయాలంటే నిజమైన 42% రిజర్వేషన్లను అమలు చేయాలి. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టంలేకనే, ఢిల్లీలో ధర్నాల పేరుతో నాటకాలు ఆడుతోంది కాంగ్రెస్.దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎప్పుడూ బీసీని ముఖ్యమంత్రిగా నియమించలేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసింది. నమ్మకద్రోహం చేసింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి బూత్ స్థాయి నాయకుడు ఐకమత్యంగా కృషి చేయాలి.

# విద్యార్థులకు నైపుణ్యంతో పాటు క్రమశిక్షణ అవసరం

**లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి..**

**రామాయంపేట,ఆగస్టు05(సూర్య రేఖ)** విద్యార్థులకు నైపుణ్యంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డీ వైస్ గవర్నర్ మురుసుపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో డాక్టర్ టీవీపి చారి లక్ష రూపాయల వ్యయంతో చేయించిన ఫర్నిచర్ ను విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..యువతకు అన్ని రంగాల్లో మంచి భవిష్యత్తును చూపించే వ్యక్తి బడిపంతులు అని కొనియాడారు. విద్యార్థులు చదువు విషయంలో ఒక ప్రణాళికబద్ధంగా పోవాలని సూచించారు. అప్పుడే వారు అనుకున్న ఆశయాలను సాధించ గలుగుతారని తెలిపారు. ప్రపంచంలో జరుగుతున్న అన్ని విషయాల గురించి తెలుసుకోవాలని ఉద్బోధించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి యువత సివిల్ సర్వీసెస్ కు ఎక్కువగా ఎంపిక అవుతున్నారని,లైన్స్ క్లబ్ ద్వారా ప్రపంచ దేశాలను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆమె తెలిపారు.సమావేశానికి అధ్యక్షత వహించిన బాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్థానిక లైన్స్ అధ్యక్షుడు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ. గత 36 సంవత్సరాలుగా స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు తెలిపారు.పర్యావరణ పరిశుభ్రత విషయములో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు యాదగిరి తెలిపారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లైన్స్ క్లబ్ మాజీ డాక్టర్ టీవీ. పురుషోత్తమచారి మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ విద్యానభ్యసించాలని కోరారు.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి దయాగుణం ఉండాలని అందరూ సేవా తత్పరతను కలిగి ఉండాలని కోరారు.లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఏలేటి



రాజశేఖర్ రెడ్డి,రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తాలు మాట్లాడుతూ..క్లబ్బు ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ,అవయవదానంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్,జిల్లా చైర్మన్ వంగరి కైలాసం,జోన్ చైర్మన్ మల్లేశం క్లబ్బు కార్యదర్శి జీడి తిరుపతి పిఆర్ఓ అజ్జర్ తో పాటు డాక్టర్ సుభాష్ రెడ్డి,చంద్రమౌళి,దారం రమేష్,మద్దెల రమేష్,శివకుమార్,మద్దెల సత్యం,లెక్చర్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

**హైదరాబాద్ :** విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలోమీటర్లకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్ది రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్‌లు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది.కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం, ఫైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు



అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కంటోన్‌మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్ట్‌లు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

**ఢిల్లీ:** తన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారన్నారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేనంటూ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం తనకు తెలియదన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. తాను మొదటి నుంచి ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీలో ఉన్నానన్నారు. మంత్రి వర్గంలో నేనొక సీనియర్ మంత్రినని.. నేనెప్పుడూ తన మంత్రి పదవి కోసం ఢిల్లీ రాలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్ట్రీమ్ లైన్ చేసుకుంటూ వెళ్తున్నారని మంత్రి అన్నారు. కాగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తానన్నారు. మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైన పోతా" అంటూ వ్యాఖ్యానించారు. "ఎల్‌బీ నగర్ నుంచి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేది. మునుగోడు ప్రజల కోసం నేను మంత్రి పదవి వదులుకున్నాను. ..నేను పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానన్నారు. భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించినప్పుడు కూడా మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల ఆలోచన. పదవులను అడ్డుపెట్టుకొని సంపాదించే వాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవి అడగట్లేదు" అంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు.

**బాలికలకు సైకిళ్ల పంపిణీ..**

ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## 60 కోట్ల పెన్షన్ రికవరీ

-మొదటిపేజీ తరువాయి

ఏకంగా 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని రికవరీ చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఆదేశించింది.. ఎవరి పింఛన్లు రికవరీ చేయనున్నారు అనే వివరాలు మీకోసం..చనిపోయిన వారికి మంజూరు చేసిన పింఛన్లను రికవరీ చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంవత్సర క్రితం చనిపోయిన పింఛనుదారులకు కూడా చేయూత పెన్షన్లు అందజేశారు. ఈ క్రమంలో పోయిన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఇలా 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్టు గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సంస్థ (సెర్ప్) తాజాగా గుర్తించిందిచేయూత పింఛన్లు అందుకుంటూ మరణించిన పలు విభాగాల లబ్ధిదారుల వివరాలను వారి కుటుంబ సభ్యులు అధికారులకు తెలియజేయలేదు. దీంతో సంవత్సర కాలంగా చనిపోయిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర కేటగిరీ లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. అందువల్లే ఈ సమస్య ఎదురయ్యిందని అధికారులు తెలిపారు. ఈ లబ్ధిదారుల్లో కొందరికి నెలకు రూ.2,016, దివ్యాంగులకు నెలకు 4,016 రూపాయల చొప్పున సంవత్సర కాలం పాటు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేస్తూ వస్తున్నారు. తాజాగా ఈ విషయం వెలుగులోకి రావడంతో.. సదరు పింఛన్‌దారుల కుటుంబీకుల నుంచి ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు.దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన లబ్ధిదారులు పేరు మీద జమ అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులు.. చనిపోయిన వారి బ్యాంక్ డెబిట్ కార్డులను ఉపయోగించి.. ఏటీఎంల నుంచి డబ్బు డ్రా చేసినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతోపాటుగా మరణించిన 28 వేల మంది పింఛనుదారుల పేర్లను జాబితా నుంచి తొలగించిన్నుగా అధికారులు ప్రకటించారు. అలానే వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి.. మరణించిన వారి భార్య లేదా భర్తకు పెన్షన్ అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.పింఛన్ల జారీలో మోసాలను అరికట్టడానికి.. సమస్యలను తొలగించడానికి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గత నెల అనగా జులై 29 నుంచి జూలై పింఛన్ పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారుల్లో కొందరికి వేలిముద్రలు సరిగా లేకపోవడంతో పాటుగా మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో భాగంగా పోస్టాఫీసుల ద్వారా పెన్షన్ పొందే 23 లక్షల మందికి ఈ విధానాన్ని వర్తింపచేయనున్నారు. దీనికోసం ప్రత్యేక యాప్, కొత్త స్మార్ట్‌ఫోన్లు, సిబ్బందికి శిక్షణ వంటి పనులు పూర్తి చేశారు. ఈ కొత్త విధానంలో పెన్షన్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఏడు నెలలు...148 మంది అధికారులు

**ప్రతి 3 రోజులలో ఇద్దరు ట్రాప్**

**కొనసాగుతున్న ఏసీబీ దూకుడు**

**హైదరాబాద్ :** తెలంగాణ ఏసీబీ జనవరి నుంచి జూలై వరకు 148 కేసులు నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు వెల్లడించింది.గత కొద్ది నెలలుగా తెలంగాణ ఏసీబీ దూకుడుగా ముందుకెళ్తోంది. అవినీతి అధికారులను పక్కాగా పట్టేసుకునే పనిలో ఉంటోంది. గతేడాది కూడా భారీగానే కేసుల సంఖ్య నమోదైంది. ఈ ఏడాదిలోనూ ఎక్కువ సంఖ్యలోనే అధికారులు, సిబ్బంది చిక్కుతున్నారు. జనవరి నుంచి జూలై నెల వరకు నమోదైన కేసుల వివరాలను ఏసీబీ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ? (ఏసీబీ) జూలైలో 13 ట్రాప్ కేసులు నమోదు చేసింది. అంతేకాకుండా ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక సాధారణ విచారణ, ఆరు ఆకస్మిక తనిఖీలతో సహా మొత్తం 22 కేసులను నమోదు చేసింది.ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు/ప్రైవేటు వ్యక్తులతో సహా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారి ఒకరు తెలిపారు. వివిధ శాఖల ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. ఆర్టీఏ చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.1.49 లక్షలు పట్టుబడ్డాయి.2025 జనవరి నుంచి జూలై మధ్య కాలంలో ఏసీబీ 148 కేసులను నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు మరియు 3 వివేకవంతమైన విచారణలు ఉన్నాయి. 10 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు / ప్రైవేట్ వ్యక్తులతో సహా 145 మంది ప్రభుత్వ ఉద్యోగుల ట్రాప్ కేసులలో 30 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.2025 జూలైలో?. 21 కేసులను ఖరారు చేసి తుది నివేదికలను ఏసీబీ ప్రభుత్వానికి పంపింది. జనవరి 2025 నుంచి జూలై 2025 మధ్య కాలంలో నమోదైన కేసులను కూడా ఖరారు చేసి తుది నివేదికలను ప్రభుత్వానికి అందజేసింది.ఏసీబీ డైరెక్టర్ జనరల్? ఈ నెల 23న అర్ధ వార్షిక క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి ప్రధాన కార్యాలయానికి నివేదికలు సమర్పించాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యే చెప్పిన పెడచెవిన పెట్టిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి





**ప్రేమావతిపేట్ దళిత బస్తీ నుంచి యూనివర్సిటీలోకి వెళ్లే ప్రధాన ద్వారం విషయంలో మండిపడ్డ స్థానికులు..**

**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** ప్రేమావతిపేట్ దళిత బస్తీ నుంచి యూనివర్సిటీలోకి వెళ్లే ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసే గేటు విషయంలో యూనివర్సిటీ అధికారులు నిత్యం ఇబ్బందులు సృష్టిస్తున్నారని ప్రేమావతిపేట వాసులు మండిపడుతున్నారు. ఇటివల రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ చొరవతో ఆరు ఫీట్ల దారికి ఒప్పుకున్న గ్రామ ప్రజలు,కానీ యూనివర్సిటీ అధికారులు ఇప్పుడు మాట మార్చి 6 ఫీట్ల దారిలో 2 ఫీట్ల గేట్ తెరిచి ఉంచుటకు గేట్ అమర్చడానికి వచ్చిన యూనివర్సిటీ అధికారులను అడ్డుకున్నారు. ప్రేమావతిపేట్ గ్రామ ప్రజలు,శాసనసభ్యులు చెప్పిన విధంగా 6 ఫీట్ల గేట్ అమర్చుతూ ఉదయం వేళల్లో 6 ఫీట్లు తెరిచి ఉంచుట కొరకు,రాత్రి వెళల్లో గేట్ బంధు చేసేవిధంగా ఇక్కడి ప్రజలు ఒప్పుకున్నారు.కావున ప్రజల కోరిక ప్రకారమే అధికారులు ఒప్పుకోవాలని కోరారు. వీసీని సైతం ప్రేమావతిపేట్ గ్రామ ప్రజల దారిని వదలాలని కోరారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం..





**నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రతి నియోజకవర్గంలో పండుగలా జరుగుతుంది.**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు..**
**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ,పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరంఘర్ చౌరస్తాలోని మెట్రో ఫంక్షన్ హాల్లో నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ శంషాబాద్ గండిపేట్ మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు,స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,శాసనమండలి సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి,లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధరాబాబు మాట్లాడుతూ. తమది మాటల ప్రభుత్వం కాదని..చేతల ప్రభుత్వమని చెప్పారు.పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 21737 వేల రేషన్ కార్డులు అందించామని..మరో 8614 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు.రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని మంత్రి అన్నారు. గొప్ప వాళ్లే సన్న బియ్యం తినే వాళ్ళని, తమ ప్రభుత్వం ప్రస్తుతం పేదలకు కూడా సన్న బియ్యాం తినే



విధంగా రేషన్ కార్డుల ద్వారా కుటుంబంలోని ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.రేషన్ కార్డు ఉండటం సమాజంలో ఓ గుర్తింపు అని ఆరోగ్య శ్రీ,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం అని అన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సినారాయణ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలో కొత్తగా 8 వేల 614 నూతన రేషన్ కార్డులను నేటి వరకు అందజేస్తున్నామని ఇంకా మిగిలిన వారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.కుటుంబంలో ఉన్న కొడుకుకు కొత్తగా వివాహం జరిగినట్లయితే వారికి కూడా నూతన రేషన్ కార్డును ఇవ్వడం జరుగుతుందని,అదే విధంగా కుటుంబంలో కొత్తగా కుటుంబ సభ్యులు చేరినట్లయితే వారిని కూడా రేషన్ కార్డులో చేర్చడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 350 నూతన రేషన్ కార్డులకు మంజూరి ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. అంతే కాకుండా ఒక లక్ష 63 వేల మంది కుటుంబ సభ్యులకు నూతన రేషన్ కార్డులలో సభ్యులుగా చేర్చే అవకాశం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ రేషన్ కార్డు పొందిన వారికి ఆరోగ్యశ్రీ కార్డు కూడా అమలులో ఉంటుందని తెలిపారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేంద్రనగర్ గండిపేట్ శంషాబాద్ తాహసిల్దార్ లు బొమ్మ రాములు ఎన్.శ్రీనివాస్ రెడ్డి రవీందర్ దత్,పార్టీ నాయకులు సివిల్ సప్లై ఏఎస్ఓ వాముల పుల్లయ్య,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీలకు అనుసంధానం చేయాలి

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి..**
**- సిడిపిఓ,తహసీల్దారులకు వినతి పత్రం అందజేత..**




**రామాయంపేట,ఆగస్టు05(సూర్య రేఖ)** అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు.ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్ లు పెద్ద ఎత్తున రామాయంపేట సీడీపీఓ స్వరూప రాథోడ్,తహసీల్దార్ రజనీ కుమారిలకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు సుమారు 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ సేవలందిస్తున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అంగన్‌వాడీల ద్వారానే సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యకు అదనపు పాఠశాలలు ప్రారంభిస్తే,మూడు నుంచి ఐదు సంవత్సరాలు విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరితే,అంగన్వాడి కేంద్రాలు ఎత్తేసే ప్రమాదం ఉందన్నారు.ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ చిన్నారుల విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని,విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ సంబంధిత పనులే కాకుండా అదనపు పనులను అంగన్వాడిలకు అప్పగించడం ప్రభుత్వం మానుకోవాలన్నారు.అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు గౌతం,మంజుల అంగన్‌వాడీల రామయంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ,కార్యదర్శి శ్యామల అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** ఆర్థిక ఇబ్బందులు తాళలేక గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై మామిడి కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం. బండ్లగూడ సన్ సిటీ ప్రాంతానికి చెందిన మోసిన్ హైమత్ ఖాన్ (36) సంవత్సరాలు గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు.ఈనెల 3వ తేదీన ఆర్థిక ఇబ్బందులకు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది గుర్తుతెలియని క్రిమి సంహారక మందు సేవించాడు. మోసిన్ హైమత్ ఖాన్ అపస్మారకస్థితికి చేరుకున్నాడు.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హుటా హుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ 4వ తేదీ రాత్రి మృతి చెందాడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## రూ.4.2 కోట్లు విలువ చేసే గంజాయి పట్టివేత

**డ్రగ్స్ పై ఈగల్ టీం ఉక్కుపాదం..**
**గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులు అరెస్ట్..**



**శంషాబాద్,ఆగస్టు05(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది.ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేస్తోంది.ఈగల్ టీం.ఈ క్రమంలో మంగళవారం శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. ఒరిస్సా నుండి హైదరాబాద్ మీదుగా ఉత్తరప్రదేశ్ కు తరలిస్తున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఈగల్ టీమ్ తెలిపింది.26 బ్యాగుల్లో 411 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిద్దరి నుంచి 847 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు,బొలెరో వెహికల్,ఒక తల్వార్‌ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 4.2 కోట్లు ఉంటుందని తెలిపారు.పట్టుబడ్డ ఇద్దరు నిందితులు కూడా ఒడిశాకు చెందిన వారు కాగా,గంజాయి తరలిస్తున్న బొలెరో వాహనం మాత్రం యూపీలో రిజిస్ట్రేషన్ అయి ఉంది.ఒడిశా నుంచి యూపీకి గంజాయి తరలిస్తున్నారని పక్కా సమాచారం అందడంతో ఈగల్ టీమ్ అప్రమత్తమైంది.

## రంగారెడ్డి జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా ఎస్‌ఎం.ముజీబ్ హుస్సేనీ



**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీవో)రంగారెడ్డి జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ ఎన్నికయ్యారు.రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కమిటీని ప్రకటించారు.కోకన్వీనర్‌గా కస్తూరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా ముత్యాల సత్యనారాయణగౌడ్, ఈశ్వర్ యశ్వంత్ ఆర్. రంగయ్య ఎ.శ్రీనివాసరావు ఏ.మహేందర్ బీ.మాధవ్‌గౌడ్ మహమ్మద్ అజ్మత్ అలీ కే.వాణిని ఎన్నుకున్నారు.ఆరు నెలల్లోపు పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని ముజీబ్ ప్రకటించారు.

## జూనియర్లకు మంత్రిపదవిచ్చారు నాకివ్వలేదు

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి**

**నల్లగొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నాకు పదవులు కాదు, ప్రజలు ముఖ్యమని అన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేది.. అయినా మునుగోడు ప్రజలే ముఖ్యమని ఇక్కడ పోటీచేశానని అన్నారు.వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి. అప్పుడు..మంత్రి పదవి ఇస్తా అంటేనే కాంగ్రెస్ లోకి బ్యాక్ అయ్యా. జూనియర్ లకు మంత్రి పదవి ఇచ్చి.. నన్ను దూరం పెట్టారు.

# జిల్లా కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని రాంపూర్ ఇంద్రకాలనీ

**ప్రజల సమస్యలు పట్టించుకొని అధికారులు..**
**మురుగు కాలువలు నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించాలి..**
**ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నరసమ్మ డిమాండ్**





**కొల్చారం,ఆగస్టు05(సూర్యరేఖ)** కొల్చారం మండలం రాంపూర్ లోని ఇంద్రా కాలనీలోని మురుగు కాలువల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఇంద్రాకాలనీలో ప్రజా సమస్యలపై క్యాంపియన్ లో భాగంగా కొల్చారం మండలం,రాంపూర్ లోని ఇంద్రా కాలనీలో ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇంద్రకాలనీలో మొత్తం 10 గల్లీలు ఉన్నాయి.10 గల్లీలకు గాను కేవలం 4 కాలనీలలో మాత్రమే మురుగు నీటి కాలువలు నిర్మించలేదన్నారు.మురుగు కాలువలు లేక పోవడంతో వర్షా కాలంలో నీరు అంతా ఇళ్లలోకి వస్తుందన్నారు.కాలనీ మురుగునీరు నీళ్ల కాలువ ప్రధాన రహదారి గుండా ప్రైమరీ స్కూలు వరకు ఉందన్నారు.ఈ కాలువను గ్రామంలోని యువకులు తమ సొంత డబ్బులతో మురుగు కాలువలను శుద్ధి చేయించడం జరిగిందని తెలిపారు.ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తుందన్నారు.మురికలువ నిర్మాణం చేయక పోవడంతో దోమలకు పాములకు నివాసంగా మారిందన్నారు.దోమలు ఇళ్లలోకి రావడంతో విష జ్వరాలు వస్తున్నాయన్నారు.కాలనీలో మొత్తం 60 ఇళ్లు ఉన్నాయని,ఈ కాలనీలో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం పట్టించుకోదా అన్నారు.జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నా అభివృద్ధికి నోచుకోకుండా ఉందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఇంద్రాకాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రిటైర్డ్ కార్మికులకు రూ.10 లక్షల గ్రావిటీపై సీలింగ్ తీసివేసి రూ.20 లక్షలు చెల్లించాలి





**ఎల్ సివి రీజినల్ లేబర్ కమిషనర్ ఇచ్చిన తీర్పును భేఖాతారు చేస్తున్న సింగరేణి యజమాన్యం..**
**టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మనిరామ్ సింగ్**

**బెల్లంపల్లి,ఆగస్టు04(సూర్యరేఖ)** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు గ్రాడ్యుటి చెల్లించాలని టిఎన్టియుసి యజమాన్యానికి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.మణిరాం సింగ్ డిమాండ్ చేశారు.అలాగే డబ్ల్యూసిఎల్ లో కార్మికులు 2017 నుండి 2018 వరకు గ్రాడ్యుటీ విషయంపై కోర్టులో 2017 నుండి ఇవ్వాలని తీర్పు ఇచ్చింది.కానీ దాని ఆధారంగా 2017 నుండి ఇవ్వాలని తీర్పు ఆధారంగా ఇవ్వాలని ఆర్ఎల్ సి.సిడిఎల్ సి,ఏఎల్సికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్ ను కలిసి ఈ లెటర్ ఆధారంగా 2018 వరకు గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రాటివిటీని సింగరేణి యజమాన్యం వద్ద నుండి డిప్యూటీ లేబర్ కమిషన్ కార్మికార్మికులకు సత్వరమే న్యాయం చేయాలని, వారికి వచ్చే డబ్బులను యజమాన్యం దగ్గర నుండి కార్మికులకు ఇప్పించాలని తెలిపారు.సింగరేణి సిఎన్ఎండి దృష్టికి కూడా తీసుకువెళ్లి కార్మికులకు రావలసిన గ్రాడ్యుటి రూ.20 లక్షలు ఇప్పించాలని టిఎన్టియుసి పక్షాన డిమాండ్ చేశారు.గ్రాడ్యుటి చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పి. మణిరాంసింగ్,ఆవాల మధుసూదన్ రెడ్డి,మేకల రాజయ్య,బుల్లు సత్తయ్య,దాగం పోశం,ఆవులూరి ఓదెలు,తాహెర్ ఖాన్,ఎదులూరి ఓదెలు పాల్గొన్నారు

# ఆరోగ్య విస్తరణ అధికారిగా భోగ ప్రకాష్ కు పదోన్నతి





**రంగారెడ్డి జిల్లాకు బదిలీ..**
**శ్రమశక్తి,శ్రామికశక్తి అవార్డులు అందుకున్న భోగ ప్రకాష్**

**ఉప్పల్,ఆగస్టు 05 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు రెండు దశాబ్దాల కాలం పాటు సూపర్వైజర్ గా సుదీర్ఘమైన ఆరోగ్య సేవలు అందించిన భోగ ప్రకాష్ ఆరోగ్య విస్తరణ అధికారి (హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్)గా పదోన్నతిపై రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. కరోనా సమయంలో విశేష సేవలు అందించిన భోగ ప్రకాష్ ను తెలంగాణ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు, లేబర్ డిపార్ట్మెంట్ శ్రామిక శక్తి అవార్డులను ఇచ్చి ఆయనను గౌరవించింది. పదోన్నతిపై బదిలీ అయినా భోగ ప్రకాష్,ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అభినందించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.అందరితో కలిసిమెలిసి ఉంటూ రెండు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయనను అభినందించారు.కరోనా సమయంలో అందించిన సేవలు ఉప్పల్ ప్రజలు మరచి పోలేరని ప్రశంసించారు.

## ఇమంపురాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పోరేటర్ బోహిని దర్శన్..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు05(సూర్యరేఖ)** జియగూడ డివిజన్ లోని ఇమంపురాలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి హనుమాన్ ఆలయం వరకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ నిధులతో సి.సి రోడ్ పనులు మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జియగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్,అతిధులుగా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణలు హాజరై భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జియగూడ అభివృధికి కట్టుబడి ఉన్నానని కార్పొరేటర్ బోహిని దర్శన్ తెలిపారు. జియగూడ డివిజన్ లో ఇంకా అనేక లైన్,లకు రోడ్లు వేయవలసి ఉందని అన్నారు.ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...జియగూడ పరిసర ప్రాంతాలలో దోమల బేడద ఎక్కువైనందున ఎప్పటి కప్పుడు మూసిలో పెరుగుతున్నా గుర్రప్పు టెక్కను తొలగించి,మందులను చల్లాలని కార్పొరేటర్ ని కోరారు.ఈ కార్యక్రమములో నవ భారత సంఘం కోశాధికారి ఎం.మహేష్ బాబు సభ్యులు జి.మహేందర్,సి.పూరషోత్తం,కిషోర్ కుమార్ ఎం.దర్శన్ జి.రాజ కుమార్,బీజేపీ నాయకులు రాజేందర్ డిగన్,సత్యనారాయణమురళి మనీష్ జైన్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎన్నారై కోటా యూజీ కోర్సులకు సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభం..

**వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు 04(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం అందిస్తున్న వివిధ యూజీ కోర్సులకు సంబంధించి ఎన్నారై/ ఎన్నారై ప్రాయోజిత కోటా లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 8వ తేదీన “వాక్ -ఇన్-కౌన్సిలింగ్” నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ ప్రకటించారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈవాక్-ఇన్-కౌన్సిలింగ్ 8వ తేదీ ఉదయం 11 గంటలకు జరగనుందని ఆయన తెలిపారు.ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ప్రవేశ రుసుములతో వాక్-ఇన్-కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.పూర్తి వివరాలకు వ్యవసాయ విశ్వవిద్యాల యం అధికారిక వెబ్ సైట్ లో పొందవచ్చని డా.జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ సూచించారు.

## రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజీలో ఘనంగా బోనాల ఉత్సవాలు..





**ఉప్పల్,ఆగస్టు05 (సూర్యరేఖ)** జేఎస్ పిఎస్ ప్రభుత్వ హెూమోయో మెడికల్ కాలేజీ, డీకే ప్రభుత్వ,హెూమోపతిక్ హాస్పిటల్ హెూమోపతిక్ ఫార్మసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా బోనాల ఉత్సవాలు వైద్య సిబ్బంది,విద్యార్థులు జరుపుకున్నారు.కన్నుల పండుగగా జరిగిన బోనాల ఉత్సవాల్లో వైద్యులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల సమర్పణ,ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బోనాల ఉత్సవాల్లో హెూమియోపతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లింగరాజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ పార్థసారథి వైద్యసిబ్బంది వైద్యులు ప్రొఫెసర్లు,అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ




**న్యాయవాది బిజెపి నాయకురాలు నల్లుల సంగీత**

**బెల్లంపల్లి,ఆగస్టు 04(సూర్యరేఖ)** బెల్లంపల్లి కాంట్రా చౌరస్తాలో న్యాయవాది,బిజెపి నాయకురాలు నల్లుల సంగీత ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. తెలంగాణ నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మొట్టమొదటిసారిగా మంచిర్యాల జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా బెల్లంపల్లిలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదేవిధంగా మోడీ క్యాంటీన్ అంటే ప్రజాసేవ కోసమే అని,బీదవారికి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టామని తెలిపారు. భారత దేశం మోడీ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని ఆగొప్పతనం మోడీది అని,అందుకే మోడీ అంటే ప్రజల్లో అపార నమ్మకం అని ఈ సందర్భంగా వారు తెలిపారు.మోడీ క్యాంటీన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆమె తెలిపారు.అదేవిధంగా ఘర్ ఘర్ తిరంగ యాత్రపై హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కార్యాశాలలో భాగంగా మంచిర్యాల జిల్లా తరఫున పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా వారు వివరించారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ




**నాచారంలో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు 05 (సూర్యరేఖ)** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్,తో కలిసి మంగళవారం ప్రారంభించారు. భవానినగర్ లో వీధి నెంబర్ 3,4,5 లలో రూ.41 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు స్నేహపురికాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుండి పార్కు వరకు రూ.5 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం రూ.10లక్షలతో వివిస్టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం నాచారం ఎర్రకుంటలోని హిందూ స్మశాన వాటికలో రూ.30 లక్షలతో స్నానాల గదులు, మరియు అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. నాచారం డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.వచ్చే మూడున్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని రూపురేఖలు మారుస్తామన్నారు. కార్పొరేటర్ ఎప్పుడు ప్రజా సమస్యల గురించి తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీమ్ సతీష్ ఏఈ.వినీత్,డివిజన్ నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ లో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న కప్పర సాయిగౌడ్




**ఉప్పల్,ఆగస్టు05(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన అమ్మవారి ఊరేగిపులో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ దానజయ,రాంపలి సాయి,వినోద్ యాదవ్,గుడిసె సాయి మధు యాదవ్,టిల్లు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ నాయకునికి అన్ని విధాలుగా ఆదుకుంటా



**చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి.హనీఫ్ ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,ఆగస్టు05(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి.హనీఫ్ అనారోగ్యంతో ఆంధ్ర మహిళ సభ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన హనీఫ్ ని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం వారితో మాట్లాడుతూ. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా తెలుపుతూ హాస్పటల్ కి ఆయన ఖర్చులు అన్నిటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చేటట్టు ఏర్పాటు చేస్తానని,అదే విధంగా తనకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి,ఎండి మహమూద్,ఎండి షఫీ, ఎండి గౌస్,అబ్బు బాయ్,కోకొండ జగన్,బాలేందర్, రామాంజనేయులు జిల్లాల ప్రవీణ్ నర్సింగ్ నేత, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష చేస్తున్న కవితకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నేత,ఉద్యమకారుడు వేముల చిన్న




**ఉప్పల్,ఆగస్టు 05 (సూర్యరేఖ)** స్థానిక సంస్థలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ బిల్లు సాధన కోసం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద 72 గంటలు నిరాహార దీక్ష చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దీక్ష శిబిరానికి తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల చిన్న,సంపత్ రావు,లు వెళ్లి మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితేనే అన్ని వర్గాల బీసీ బిడ్డలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.

## మల్లాపూర్ లోని అమ్మవారి పలహారబండ్ల ఊరేగింపు..

**నెమలి అనిల్ కుమార్**



**ఉప్పల్,ఆగస్టు 05 (సూర్యరేఖ)** మల్లాపూర్ బోనాల పండుగ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయితేజ,టీంబాయ్స్,ల ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలకి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో కమిటీ మెంబెర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## జాడి పుష్ప దంపతులు లొంగిపోతే సహకరిస్తాం.. రూరల్ సీఐ హనుక్





**బెల్లంపల్లి,ఆగస్టు05(సూర్యరేఖ)** అడవుల్లో ఉండి మావోయిస్టులు సాధించేది ఏమి లేదని బెల్లంపల్లి రూరల్ సీఐ హలో హనూక్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో నుండి మావోయిస్టు పార్టీలో దండకారణంలో పనిచేస్తున్న దంపతులు జాడి పుష్ప జాడి వెంకటి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా జాడి పుష్పతల్లి ఆవుల మల్లమ్మ,సోదరుడు ఆవుల గంగయ్యతో మాట్లాడారు.మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జాడి పుష్ప,జాడి వెంకటి దంపతులిద్దరూ ఇంటికి తిరిగివచ్చి ప్రభుత్వం ఎదుట లొంగిపోవాలని సూచించారు. వీరిద్దరూ లొంగిపోయి కుటుంబ సభ్యులతో హాయిగా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మావోయిస్టులు నింగి పోవడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.వీరు లొంగిపోతే పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బంది ఉండదని సీఐ హనూక్ చెప్పారు.

# కాప్రా సర్కిల్ అభివృద్ధికి రూ.5.55 కోట్ల నిధులను మంజూరు




**కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి రూ.55 లక్షల నిధులు..**
**శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు..**
**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు05(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,చెర్లపల్లి కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి,లు రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గానికి పరమేశ్వర్‌రెడ్డి అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను రాబడుతున్నారు.

**కుషాయిగూడ మార్కెట్‌కు మంచి రోజులు..**

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి.శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు.

**శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు..**

కాప్రా డివిజన్‌లోని సాయిబాబానగర్‌లోని హిందూ శ్మశాన వాటిక,ముస్లీం శ్మశానవాటిక క్రిష్టియన్ శ్మశాన వాటిక,ఎల్లారెడ్డిగూడ, వంపుగూడలోని హిందూ శ్మశాన వాటిక వంపుగూడ ముస్లీం శ్మశాన వాటిక,అమ్ముగూడ శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.ఈ నిధులతో కనీస సౌకర్యాలు లేని మరుభూముల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి సీతారామం రెడ్డి అంజిరెడ్డి రాజేందర్,డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాశెట్టి ప్రసాద్ విఠల్ నాయక్,పెద్ది నాగరాజు పెద్ది శ్రీనివాస్ పాకాల రాజు,నాగ శేషు నాగరాజు పూర్ణ యాదవ్ మల్ల రెడ్డి,పవన్, మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్,ఎం రాజీరెడ్డి బి.రవి నాయక్,బి. రాములు నాయక్,పుట్ట రవీందర్ సూర్యకుమార్ ఏర్వ సుధాకర్ రఘు బెల్లం కృష్ణ,డి.మహేష్ పి.నర్సింహరెడ్డి,కట్ట శ్రీనివాస్ కమ్మల్లా యాదగిరి కొడారి సందీప్ బండారి ఆంజనేయులు ఎం.కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రంలోనే నిర్వహించాలి

**విద్యా బోధన బాధ్యతను అంగన్ వాడి కేంద్రాలకే అప్పగించాలి..**
**నూతన విద్యా విధానం పేరుతో అంగన్ వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు..**

**కొల్చారం,ఆగస్టు05(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పీఎం శ్రీపోటీ స్కూల్ విద్యను తీసుకొచ్చి అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తుందని అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలని,ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ లాంటి అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదని విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిఐటియు అంగన్వాడి యూనియన్స్ ఆధ్వర్యంలో కొల్చారం మండలం తహసిల్దార్ శ్రీనివాస్ చారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ మాట్లాడుతూ. దేశంలో 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలలో పోషకాహార లోపాన్ని నివారించడంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కీలక పాత్ర పోషిస్తురన్నారు.ఈ వ్యవస్థ ఏర్పడినప్పటి 50 సంవత్సరాలు నుంచి ఐసిడిఎస్ విధులే కాకుండా,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనేక రకాల సంక్షేమ పథకాల అమలులో,ఎన్నికల నిర్వహణ లాంటి అనేక పనులు సమర్ధవంతంగా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ నిర్వహిస్తురన్నారు. ఐసిడిఎస్ పనులే కాకుండా,ఇతర శాఖల బిఎల్వో లాంటి ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులు నిర్వహించడం వలన ఐసిడిఎస్ పనుల



నిర్వహణలో అనేక ఇబ్బందులు వస్తున్నప్పటికీ అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు తమ విధులు నిర్వహిస్తున్నారు.ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఎత్తేసే యోచనలో ఉందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రైమరీ పిఎంశ్రీ పథకం పేరుతో ప్రత్యేక వాలంటీర్లను నియమించి అదనపు కేంద్రాలను నిర్వహించాలనుకోవడం చూస్తే అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడంలో భాగమేనన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను కాపాడుకోకుండా,కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు.రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన పిఎం శ్రీప్రైమరీ విద్య విధాన పథకానికి మద్దతునిస్తుందని దుయ్యబుట్టారు.ప్రీ ప్రైమరీ పీఎం శ్రీనూతన విద్యా విధానాన్ని దేశంలో అమలు చేస్తే అంగన్వాడీ కేంద్రాలు కనుమరుగయ్యే అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలలో చేరువయ్యే అవకాశం ఉండదని అసహనం వ్యక్తం చేశారు.ఈ పద్ధతి వల్ల ప్రజలు పోషకాహార లోపంతో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన ప్రీప్రైమరీ పియంశ్రీ పోటీ స్కూళ్లను తెలంగాణ రాష్ట్రంలో 200 సెంటర్లు మెదక్ జిల్లాలో 28 సెంటర్లు ఎంపిక చేసుకొని ప్రయోగాత్మకంగా ప్రభుత్వం అమలు మొదలుపెట్టిందన్నారు. ఐసిడిఎస్ లోనే అంగన్వాడి సెంటర్లను నిర్వహించాలన్నారు.ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యా విధానాన్ని బాధ్యతను కూడా అంగన్వాడి కేంద్రాలకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఐసిడియస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదన్నారు.విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కు చెల్లించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు నష్టం కలిగించే నూతన ఫ్రీప్రైమరీ పీఎం శ్రీవిద్యా విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలన్నారు.లేదంటే అంగన్వాడి కేంద్రాలకే ప్రీప్రైమరీ పిఎం శ్రీవిద్యను అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నీరజ నాగమణి స్వరూప మంజుల,అంగన్ వాడిటీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం

**బెల్లంపల్లి 33వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ఉత్సవాలు..సూపర్వైజర్ ప్రసన్న**

**బెల్లంపల్లి,ఆగస్టు05(సూర్యరేఖ)** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని సూపర్ వైజర్ ప్రసన్న అన్నారు. బెల్లంపల్లి హనుమాన్ బస్తీ 33వ అంగనేవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్ వైజర్ ప్రసన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని సూపర్ వైజర్ ప్రసన్న పేర్కొన్నారు.బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి



సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని తెలిపారు.అమ్మపాలు అమృతం,నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని,తల్లి



పాలల్లో వివిధ రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు.అవి శిశువు పెరుగుదలకు ఉపకారిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు పద్మావతి, రాజేశ్వరి స్వరూప కనకతార విజమాలక్ష్మ భాగ్య లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి..

**ఆరుగురు అరెస్ట్..**
**రూ.10,170 నగదు,5 సెల్ ఫోన్లు,ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం..**



**నిజాంపేట,ఆగస్టు5(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో గల భవాని ధాబాలో కొందరు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో అందడంతో సోమవారం అర్ధరాత్రి నిజాంపేట ఎస్ఐ రాజేష్,తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది.వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వారి వద్ద రూ.10,170 నగదు,5 సెల్ ఫోన్లు,5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిందితుల వివరాలు గన్నరం వెంకట్ గౌడ్,కుంచన రాజు, వెంకటాపూర్ (కె)గ్రామానికి చెందిన కాసచంద్రం,కుక్కుడు నాగరాజు,శివుల్ల నర్సింలు, కాస కైలాష్ లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ఎవరైనా జూదం ఆడిన ఆడడానికి అనుమతించిన క్రిమినల్ కేసులు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## వర్షాలు లేక ఎండకు వాడిపోతున్న మొక్కజొన్న పంట..



**నిజాంపేట,ఆగస్టు05(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి వర్షాలు కురువకపోవడంతో వేసిన మొక్కజొన్న,పత్తి,వరి పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి.ఈ మేరకు మండల పరిధిలోని కల్వకుంట రజాక్ పల్లి, గ్రామాలలో వేసిన పత్తి,మొక్కజొన్న పంట ఎండాకు వాడి పోతుందని రైతులు ఆందోళన గురవుతున్నారు.ఈ వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నమ్మకంతో రైతన్నలు పంటలు వేస్తే ఆ దేవుడు కూడా రైతులపై దయ చూపడం లేదని. దేవుడు కరుణించి ఈ రెండు రోజుల్లో వర్షాలు కురిసినట్లయితే వేసిన పంటలకు ప్రాణం పోసినట్లు గా ఉంటుందని,వర్షం ఎప్పుడు కురుస్తుందో అని రైతన్న ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.

## వీధి కుక్క దాడిలో బాలికకు తీవ్ర గాయాలు..



**నిజాంపేట,ఆగస్టు05(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన చౌదర్ పల్లి రోహిణికి వీధి కుక్కల దాడిలో చేతికి తీవ్ర గాయలకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..రోహిణి రోజు మాదిరిగానే ఇంట్లో నుండి బయటికి వెళుతున్న క్రమంలో రోడ్డు వెంబడి తిరుగుతున్న వీధి కుక్క ఆమెపై వెనుక నుంచి వచ్చి దాడి చేయడంతో బాలిక చేతికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన బాలికను కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కదిలి వచ్చిన జిల్లా యంత్రాంగం

**దినపత్రికలో వచ్చిన క్లిప్పింగ్,లకు ఆధారంగా పరిశీలనకు వచ్చిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్(హౌజింగ్) మాణిక్యం చౌహన్..**
**మార్కింగ్ పెట్టుట విషయాలు లబ్ధిదారులకు తెలియజేయలేని పంచాయతీ సెక్రెటరీ..**
**లబ్ధిదారులకు గృహ నిర్మాణాల గురించి తెలిపిన ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎంపీడీవో..**





**కొల్చారం,ఆగస్టు05(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ప్రభుత్వం పేదవాడికి ఇచ్చిన గృహ నిర్మాణంలో ప్రైవేట్ ఇంజనీర్ ఘరానా దోపిడీ అనే వార్త దినపత్రికల్లో వచ్చిన క్లిప్పింగులను ఆధారంగా చేసుకుని మంగళవారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్(హౌ జింగ్)మాణిక్యం చౌహన్ వరిగుంతం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులను పరిశీలించారు.ప్రాజెక్టు డైరెక్టర్ (హౌజింగ్ )మాణిక్యం చౌహన్ మాట్లాడుతూ వరిగుంతం గ్రామంలో 25 ఇండ్లు మంజూరి అయ్యాయని,ఇందులో 19 గృహాలు వివిధ స్థాయిలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మార్కింగ్ చేయడానికి మూడు మండలాలకు ఒక ఏఈ నియమించడం జరిగిందన్నారు.ఏఈ ఒక గ్రామంలో ఒకటి లేదా రెండు ఇండ్లకు మార్కింగ్ వేసి అట్టి మార్కింగ్ వివరాలు పంచాయతీ సెక్రెటరీకి తెలియజేస్తారు. పంచాయతీ సెక్రెటరీ లబ్ధిదారులు గృహాన్ని నిర్మించుకోవడానికి మాట్లాడుకున్న మేస్త్రీలతో



ఉండి పంచాయతీ సెక్రెటరీ మార్కింగ్ చేయిస్తారు.ప్రభుత్వం ఇచ్చే నిబంధనల ప్రకారంగా 400 ఫీట్లు వరకు లబ్ధిదారులు గృహాన్ని నిర్మించుకుంటే రూ.5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు.లబ్ధిదారులు మార్కింగ్ విషయం, నిర్మించుకునే విషయంలో గాని అధికారులకు సహకరించాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు. ఒక బెడ్ రూమ్ హాల్,కిచెన్ నిర్మించుకొనుటకు ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుందన్నారు. ప్రభుత్వం నియమించిన నిబంధనలకు లోబడి గృహాలు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 5500 ఇండ్ల వరకు మంజూరయ్యాయని ఇందులో 1200 ఇండ్ల వరకు బిస్మెంట్ స్థాయి వరకు రావడం జరిగిందన్నారు. బిస్మెంట్ స్థాయి వరకు వర్క్ చేసుకుంటే వారి అకౌంట్లో రూ.లక్ష వేయడం జరుగుతుందన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 1100 మందికి వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు భీస్మెంటు వరకు నిర్మించుకుంటే ఒక లక్ష రూపాయలు,స్లాబ్ వేసిన వారికి రెండు లక్షల రూపాయలు,గోడలకు ఒకలక్ష రూపాయలు నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఒక లక్ష రూపాయలు ఈ విధంగా లబ్ధిదారులకు బెన్ఫిషన్ ఉంటుందన్నారు. లబ్ధిదారులు ఎవరితో కూడా పైరవీ చేయించుకోవద్దు అని తెలియజేశారు. ప్రభుత్వం ఇస్తున్న స్కీమును అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని,లబ్ధిదారులను ప్రాజెక్టు డైరెక్టర్ (హౌసింగ్) కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉన్నిసా బేగం,ఏఈ సుష్మ,పంచాయతీ సెక్రెటరీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్,ఎంపీ.కిరణ్ కుమార్ రెడ్డి,లను కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఆగస్టు 05 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఈ నెల 5,6,7న చేపట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి వచ్చిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాల్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,లతో తెలంగాణ భవన్ లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్, బౌరంపేట కృష్ణ,తవిడబోయిన గిరిబాబు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుర్వి మురళి గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ జనరల్ సెక్రెటరీ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

## ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో డెస్క్ బెంచీలు వితరణ..



**కామారెడ్డి,ఆగస్టు 05(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్సీ వాడ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్ కామారెడ్డి శాఖ సిఎస్ ఆర్ నిధుల నుండి డిస్క్ బెంచీలు కంప్యూటర్ మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బల్లాలు ఫ్యాన్లు అందజేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఐడిబిఐ బ్యాంకు సేవలు అభినందనీయమని ప్రశంసించారు.ఐడిబిఐ హైదరాబాద్ రీజినల్ హెడ్ వెంకటేష్ మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్లయ్య ఐడిబిఐ ఎంజిఎం శ్రీధర్,స్థానిక ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ రాజు,సహాయ మేనేజర్ ప్రవీణ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్, రవీందర్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డితో పాటు రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి





## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు05(సూర్యరేఖ)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు.మాజీ సైనికులు ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయి.చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కాలుష్యాన్ని నియంత్రణ చేసుకోకపోవడం అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, జి.కృష్ణ రెడ్డి,వి.ప్రకాష్ రెడ్డి హెచ్.ఆర్. మోహన్,ఎం.రామ్ రెడ్డి,మామిడాల సంతోష్ రెడ్డి బండారి రఘు,బద్రేయా,మామిడళ్ల రాజీరెడ్డి,రమేష్ గౌడ్ నుతులకంటి రాజు మేతు శ్రీనివాస్ రెడ్డి జి.క్రాంతికుమార్ మొహమ్మద్ అజీమ్ వి.శ్రీమంత్ గౌడ్ ఎన్.సునిల్ రెడ్డి, యూసుఫ్ ప్రవీణ్ గౌడ్ శ్రీకాంత్ పూర్ణిమ విజయమ్మ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శివంపేట,ఆగస్టు05(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని ఉసిరికపల్లి(కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది.గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాలరెడ్డి,శేఖర్ గౌడ్, సత్యగౌడ్,లక్ష్మి నారాయణ,బిక్షపతి గౌడ్,రాంచేందర్ గౌడ్ ప్రవీణ్,దుర్గ్యనాయక్,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల పడిగాపులు



**నిజాంపేట,ఆగస్టు05(సూర్యరేఖ)** రైతులకు ఎరువుల కొరత ఉండటంతో నిజాంపేట సొసైటీ వద్ద రైతులు పడి కాపులు కాస్తున్నారు.గత 2 రోజుల క్రితం లారీ లోడ్ యూరియా రావడంతో త్వరగా అయిపోయిందని రైతుల నుంచి ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్‌తో యూరియా అందిస్తున్నామని సొసైటీ నిర్వాహకులు తెలిపారు. సొసైటీ గోదాంలో యూరియా లేకపోవటంతో 2 రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆరోపిస్తున్నారు.రైతులు యూరియా కోసం ఇబ్బందులు గురవుతున్న అధికారులు మాత్రం పట్టించకపోవడం దారుణంగా ఉందన్నారు.జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు యూరియా కొరత లేకుండా చూడాలని పలు పార్టీలు ఫర్టిలైజర్ దుకాణాలకు దాడులు చేసిన లాభం లేకుండా పోయింది. అధికారులు నాయకులు యూరియా కొరత లేకుండా రైతులకు ఇబ్బంది తలెత్తకుండా చూసుకుంటున్నామని ప్రకటనల ద్వారా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని రైతులు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూసుకోవాలన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహితమృతి..





**శివంపేట,ఆగస్టు05 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట మండలంలోని చండి గ్రామంలో కుమ్మరి మంజుల వయసు (23) సంవత్సరాలు భర్త సత్యనారాయణ కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది.వీరికి నాలుగేళ్ల పాప ఒకటిన్నర సంవత్సరాల బాబు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.కుమ్మరి మంజుల ఆత్మహత్య చేసుకోలేదని,హత్య చేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఆమె భర్త కుమ్మరి సత్యనారాయణ ఇంటిపై ఆమె బంధువులు దాడి చేశారు.దీంతో చండ్ గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.తమకు న్యాయం చేయాలని మృతురాలి కుటుంబ సభ్యులు,బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,ఆగస్టు05(సూర్యరేఖ)** మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్గొండ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు శ్యామవ్వ ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా గ్రామములో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా 16 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగింది. 7 ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది. 8 మంది లబ్ధిదారులు వివిధ కారణములచే ఇండ్లు నిర్మించుకోవడం లేదని వ్రాత పూర్వకంగా తెలిపారు. అట్టి వారి మంజూరు ఉత్తర్వులు రద్దుకు పీడీ, హౌసింగ్ తెలపడం జరిగింది. 6గురు లబ్ధిదారులకు లక్ష చొప్పున జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మొరంకు ఎలాంటి సమస్య లేదని,మంజూరి అయిన అన్ని ఇండ్లు ప్రోగ్రెస్ లోనికి తీసుకు వచ్చి తొందరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ,ఏఈ,తాహసిల్దార్, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్..**

ఆర్గొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఆహారం తీసుకునేటప్పుడు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని ప్రతిరోజు స్కూలుకు హాజరుకావాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమం ద్వారా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరు మీద మొక్క నాటి ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు ఎంఈఓ తహసిల్దార్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొంది, మచ్చలేని ఎస్సై మహమ్మద్ గౌస్





**సంతోషంగా శేష జీవితం గడపాలి..**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**పోలీస్ వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివి..**


**మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్**

**కొల్చారం,ఆగస్టు05(సూర్యరేఖ)** సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి ప్రజా ప్రతినిధుల మన్ననలు పొంది పదవీ విరమణ పొందుతున్న కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్ ని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అభినందించారు. మండల కేంద్రం కొల్చారంలోని బాబాగార్డెన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. విశిష్ట అతితిగా డి.ఎస్పి ప్రసన్నకుమార్,లు హాజరై పదవీ విరమణ చేసిన మహ్మద్ గౌస్ దంపతులను నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి పూలమాల శాలువాతో సత్కరించి అభినందించారు. వక్తలు మాట్లాడుతూ. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినంద నీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,డిఎస్పీ ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ...పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని,పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మహ్మద్ గౌస్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించారు. మహ్మద్ గౌస్ 2014 లో ఎసైగా ప్రమోషన్ పొంది ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓగా బాధ్యతలు నిర్వహించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలంధించి ప్రజల మన్ననలను పొందిన ఎస్సై ఎలాంటి మచ్చ లేకుండా పదవి విరమణ పొందారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై మహ్మద్ గౌస్ ని చివరగా డిఎస్పీ,రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్బి.సిఐ సందీప్ రెడ్డి,నూతన ఎస్సై మహమ్మద్ మొహీనోదిన్, టేక్మాల్ ఎస్సై రాజేష్,తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఏఈ మహమూద్ అలీ, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ లక్ష్మీరెడ్డి మహేష్ అశోక్, శంకర్ నాయక్ సాయిబాబా కృష్ణ,రాజ్ కుమార్, డ్యానేయల్ ఆంజనేయులు మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు పంతులు హరీష్,డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్,మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్,సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ వైఎస్ ఎంపిపి అల్లు మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ ఉమా రాజాగౌడ్,గజిని వెంకట్ గౌడ్,చిలిపి చిలిపి చెడ్ మాజీ సర్పంచ్ బెస్త లక్ష్మణ్,పిఎసిఎస్ చైర్మన్ నాగురి మనోహర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్,యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,గోవర్ధన్,మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సిములు టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్యాల యాదయ్య ఐకాన్ డైనమిక్ రవితేజ రెడ్డి ఆంజనేయులు,సోమ నర్సింలు,పాండ్ర వెంకటేశం చెన్నయ్య చిన్న రాములు భాస్కర్ సంతోష్ కుమార్,యాదగిరి,జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణకే నిర్బంధ తనిఖీలు..

**రూరల్ సీఐ హనుక్**

**చంద్రవెల్లిలో 38 బైకులు సీజ్ చేసిన పోలీసులు**





**బెల్లంపల్లి,ఆగస్టు05 (సూర్యరేఖ)** శాంతిభద్రతల పరిరక్షణకు నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తున్నామని రూరల్ సీఐ హనుక్ తెలిపారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 38బైకులు,14 ఆటోలు1 ట్రాలీ స్వాధీనం చేసుకున్నామన్నారు. మల్లీశ్వరి అనే మహిళ ఇంట్లో గుడుంబాను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకే గ్రామాల్లో పోలీసులు తనిఖీలు చేస్తారని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ తెలిపారు. ప్రజలు భయపడాల్సిన అవసరం ఏమి లేదని,ప్రజల సురక్ష కోసమే నిర్బంధ తనిఖీలు చేస్తున్నామని,గంజాయి గుడుంబా లాంటి ఎవరైనా తాగిన అమ్మిన తమకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా మార్పు కోసమే మహాజన సంపర్క్ అభియాన్..

**దేవునిపల్లిలో భాజపా ఇంటింట ప్రచారం..**

**భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు**



**కామారెడ్డి,ఆగస్టు05(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి 35వ వార్డులో మంగళవారం భారతీయ జనతా పార్టీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు స్టికర్ల కరపత్రాలు రూపంలో అతికించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలపరచాలని ఆయన కోరారు.

## ఇమామ్ మోజంలకు గౌరవ వేతనం ఇవ్వాలి..



**శివంపేట,ఆగస్టు05 (సూర్యరేఖ)** ఇమామ్ మోజంలకు గత కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చినట్టు గౌరవ వేతనం ఇవ్వాలని శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి లాయక్ అన్నారు మంగళవారం శివంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మరి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఏలాంటి నిబంధనలు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరి ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతున్నారని ఆరోపించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తున్నారని,వారికి ఆదాయ సర్టిఫికెట్లు ఏ విధంగా వస్తాయని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతున్నామని ఇప్పుడు ఆదాయ ధ్రువీకరణ పత్రం అడగడం సమంజసం కాదన్నారు. ఆధార్ కార్డు,పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని,ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అదే ప్రకారం ఇచ్చారు. ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్ మౌజంలు ఇబ్బంది పడుతున్నారని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## ఉప్పల్లో రోడ్డెక్కిన జొమోటో డెలివరీ బాయ్స్




**ఉప్పల్,ఆగస్టు05(సూర్య రేఖ):** గత రెండు,మూడు నెలలుగా కష్టానికి తగిన డబ్బులు రావడం లేదని,ఇచ్చే ఇన్సెంటివ్ లు కూడా ఇవ్వడం లేదని జొమోటో యాజమాన్యంపై డెలివరీ బాయ్స్ మంగళవారం ఉప్పల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 12,14గంటల డ్యూటీ చేసిన రూ. 500 రావడం లేదంటూ జోమోటా డెలివరీ బాయ్స్ ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీ బాయ్స్ కు ఉండే ఇసురెన్స్ కూడా ఇవ్వడం లేదని,డెలివరీ చేస్తుండగా ప్రమాదాలకు గురైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ లేని పరిస్థితి ఉందన్నారు. గత ఐదు,ఆరు సంవత్సరాలుగా జొమోటోలో పని చేస్తున్నామని,వర్షంలోనూ పనిచేస్తామని వర్షానికి డెలివరీ టారిఫ్ లు,డెలివరీ బాయ్స్ కు ఇవ్వాలని టారిఫ్ లు కస్టమర్ పై ఎక్కువగా వేస్తారు. వర్షంలోను డెలివరీ బాయ్స్ కు వచ్చే అధిక టారిఫ్ డబ్బులు కూడా జోమోటా యాజమాన్యమే తీసుకుంటుందని డెలివరీ బాయ్స్ ఆరోపించారు. నిరసన వ్యక్తం చేసే క్రమంలో పోలీసుకేసులు పెడతామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టానికి తగిన డబ్బులు,ఇన్సెంటివ్ లు,ఇన్సూరెన్స్ ఇవ్వాలని డెలివరీ బాయ్స్ డిమాండ్ చేశారు.

# ఎస్ఐఎస్ స్వీకరించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోసం మౌలిక సదుపాయాల కల్పన






ఎస్ఆర్ లో కొత్త అధ్యాయం ప్రారంభం..

**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** ఐటీ,హెల్త్‌కేర్ రంగాల్లో 25 సంవత్సరాల విజయాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఎస్ఐఎస్ సాఫ్ట్ వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక అభివృద్ధిపై తన నిబద్ధతను మరింత బలపరుస్తోంది.అందులో భాగంగా పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ సంస్థతో భాగస్వామ్యంలో 2024లో స్వీకరించిన హరిజనవాడ,అత్తాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఐఎస్ తన సీఎస్ఆర్ కార్యకలాపాల విస్తరణగా ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు ఇచ్చింది.ఒక వందకు పైగా పిల్లలకు,ముఖ్యంగా వలస కార్మిక కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సేవలందిస్తున్న ఈ పాఠశాలలో ఈ ఏడాది ఎస్ఐఎస్ ద్వారా రూ.8 లక్షల అదనపు పెట్టుబడితో ప్రముఖ మార్పులు చోటు చేసుకున్నాయి.గత సంవత్సరం చేపట్టిన మొదటివార్షిక అభివృద్ధుల్లో తరగతి గదుల పునరుద్ధరణ,శుభ్రమైన మరుగు



దొడ్లు,తాగునీటి సౌకర్యం,కొత్త ఫర్నిచర్ ఏర్పాటు వంటి ముఖ్యమైన అంశాలపై ఆధారపడి,ఈ సంవత్సరం సాధించిన అభివృద్ధి ఇలా ఉందన్నారు. గిడ్డంగులేని తరగతులను తగ్గించేందుకు కొత్త తరగతి గది నిర్మాణం విద్యార్థుల అభ్యాసానికి అనుకూలంగా కొత్త బెంచీల ఏర్పాటు,డిజిటల్ లెర్నింగ్‌కు మద్దతుగా స్కూల్ అడ్మినిస్ట్రేషన్ కోసం ల్యాప్‌టాప్ చదువుపై ఆసక్తిని పెంపొందించే పూర్తిస్థాయి గ్రంథాలయ గది ఏర్పాటు,"విద్య అనేది సాధికారతకు పునాది" అని మేనేజింగ్ డైరెక్టర్ మెల్కియస్ మంగళం ఆంటోనీ తెలిపారు. "మేము 25 ఏళ్ల విజయాన్ని జరుపుకుంటున్న ఈ సమయాన,మనం పనిచేస్తున్న సమాజాల్లో తిరిగి రెయిన్ వెస్ట్ చేయడం గర్వకారణంగా ఉంది.ఈ మౌలిక వృద్ధి చర్యలు వెనుక ఉన్న మా దీర్ఘకాలిక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని,ఇది వంచిత పిల్లల కోసం అవకాశాలను సృష్టించడమే కాకుండా సమాజాన్ని బలపరచడానికీ దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను స్థిరంగా ప్రభావవంతంగా అమలు చేయడంలో ప్యూర్ అమలు భాగస్వామిగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐఎస్ విస్తృత సీఎస్ఆర్ దృష్టిలో భాగంగా ఉందన్నారు. ఇది విద్య,డిజిటల్ సాధికారత సమాజ అభివృద్ధిని కలగలిపే దృక్కోణం 25 ఏళ్ల ప్రగతిని పురస్కరించుకుంటూ ఎస్ఐఎస్ తన విజయాన్ని ప్రయోజనాత్మక మార్పుగా మార్చే దిశగా కట్టుబడి ఉంది,తద్వారా రాబోయే తరం కోసం మెరుగైన భవిష్యత్తును నిర్మించనుంది.

# సొంతింటి కళ సాకారం వేళ లబ్ధిదారులతో బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

**– ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో ఆనందం పంచుకున్న మాజీ సర్పంచ్**

**చేగుంట,ఆగస్టు05(సూర్య రేఖ)** చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామంలో అర్హులైన 30 మంది లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులను గ్రామ మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇళ్లు లేని నిరుపేదలు ఎన్నో సంవత్సరాల నుంచి వేచి చూస్తున్న తరుణం ఆసన్నమైందని,ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడింటారని అన్నారు.పేదవాడి స్వంతింటి కళ నెరవేరుతున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక మాజీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొజాంబిల్,కమిటీ సభ్యుడు శివరాజయ్య సీనియర్ నాయకుడు ఆకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**మణికొండ,ఆగస్టు05(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి మణికొండ క్రిస్టియన్ మైనారిటీ విభాగపు ఉపాధ్యక్షుడు బెన్నీ,స్థానిక నాయకుడు సుదీప్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్ చర్చికు వచ్చారు.ఈ సందర్భంగా హుడాకాలనీ తానీషానగర్ లో కట్టిన ఆంబియన్స్ కోర్టు అపార్ట్మెంట్ వెనుక ప్రక్కన,భాగ్యలక్ష్మికాలనీ చివరలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఓయూ కాలనీ పరిధిలోని అపార్ట్మెంట్ కు సంబంధించిన డ్రైనేజ్ వ్యవస్త సరిగా లేనందు వల్ల డ్రైనేజ్ నుంచి విడుదలైన కలుషితమైన అశుద్ధ జలాలతో పొంగిపొర్లుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్ చర్చిలోకి రావడం మూలాన చర్చికి వచ్చిన ప్రజానీకం స్థానిక నివాస ప్రజానీకంతో ఆ వాసనను భరించలేక పోతున్నారని తద్వారా పిల్లలు వయోజనులు అనారోగ్యం భారీన పడవచ్చని తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.ఈ విషయమై సంబంధిత జిహెచ్ఎంసీ,మణికొండ మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,రూప రెడ్డి,మాల్యాద్రి నాయుడు,యాలాల కిరణ్ మహమ్మద్ ఆరీఫ్ భానుచందర్ సుమనళిని బాబు రావు కందాడ ప్రవీణ్ కుమార్ చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు సహకరించాలి..

డీసీని కలిసి కోరిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సేవా కమిటీ సభ్యులు.



**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** రాబోయే గణేష్ ఉత్సవాలకు సహకరించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సేవ కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డిని కోరారు.ఈ మేరకు ఉత్సవ సమితి సభ్యులు డీసీని మర్యాదపూర్వకంగా కలిసి జరగబోయే వినాయక ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి సర్కిల్ లో ఉన్న పత్తికుంట,పల్లె చెరువులలో మరమ్మతులు,చెత్త శుభ్రపరచుట,లైటింగ్ సదుపాయం,మండపాల వద్ద శుభ్రపరుచుట వచ్చిపోయే భక్తులకు మంచి నీరు సదుపాయం,మొదలగు వాటిని ఏర్పాటు గురించి చర్చించారు.ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరుగబోయే వినాయక చవితి ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 5 వరకు పత్తికుంట పల్లె చెరువులలో గణేష్‌లను నిమజ్జనం చేయు రోడ్లను బాగుచేయడం గుంతలలో మొరం వేసి మూసివేసి,వచ్చి పోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మేరకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్,అత్తాపూర్ డివిజన్ కౌర్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,కొమురయ్య,జాయింట్ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి,రాజుపాల్ రెడ్డి,కె.సుధాకర్,రాజశేఖర్ రెడ్డి,జి.బాబురావు,డివిజన్ కోకన్వీనర్ ఇ.వేణు గోపాల్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ ఎలుకలపల్లిలో పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత కార్యక్రమం

పాల్గొన్న డివిజన్ సానిటరీ సూపర్వైజర్ ఆడెపు శ్రీనివాస్



**రామగుండం,ఆగస్టు05(సూర్య రేఖ):** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ ఎలకలపల్లి గేట్ ఏరియాలో గల ప్రభుత్వ ఆమోదిత జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి మైదానాన్ని శుభ్రపరిచారు.పిల్లలకు పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత అది అందరి బాధ్యత అని వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సాయి,డివిజన్ సానిటరీ సూపర్వైజర్ ఆడెపు శ్రీనివాస్,అధ్యాపకులు విజయ,లక్ష్మి,మాధవి,పాషా,ఉమారాణి,ప్రేమ్ పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్

గోదావరిఖని-1 టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి



**గోదావరిఖని,ఆగస్టు05(సూర్య రేఖ):**గోదావరిఖని వన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సప్తగిరి కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ల ఇసుక డంపులను గుర్తించారు. సప్తగిరి కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి రామగుండం తహసీల్దార్ కు సమాచారం అందించగా వారు ఆర్ఐని పంపగా వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.సీజ్ చేసిన అనంతరం విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయంను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..రామగుండంలో స్థానిక ఎమ్మెల్యే,కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డంపులుగా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది ఇది చట్టరీత్యా నేరమని,అక్రమంగా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలువ చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

# బదనాం చేయడానికే బరాజ్‌లను ఎండబెడుతాండ్లు

- కన్నెపల్లి చుక్క నీళ్లు ఆగకుండా గేట్లుతెరిచిపెట్టిండ్లు
- కళ్ల ముందు నీళ్లు వృదా పోతాంటే గుండె అవిసిపోతాంది
- పెద్దపల్లి జిల్లా బిడ్డలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన ఉండాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని,ఆగస్టు05(సూర్య రేఖ):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ లతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు కుంగిపోతే తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సి ఉండగా కేవలం మన పార్టీని,మన నాయకుడిని సమాజంలో చులకన చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు కలిసి పని చేస్తున్నాయని అర్థరహితమైన ఆరోపణలతో కాలం వెల్లదీస్తూ ప్రజలను,రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు.సోమవారం కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనలో అక్కడి వెళ్లిన తాము గోదావరినది నిండా నీళ్లు వృదాగా పోతుంటే గుండెలు పగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్ని బరాజ్‌ల గేట్లు ఎత్తి వేశారని,కనీసం వర్షాలకు వచ్చే నీళ్లకూడా ఆగకుండా గేట్లు ఎత్తి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్,ముంబై నుంచి వచ్చిన ఇంజనీర్లు సైతం అన్నారం బరాజ్‌ను పరిశీలించి ఇక్కడ ఏమీ కాలేదని నిర్ధారించినా ప్రభుత్వం మాత్రం నీళ్లు ఆపడం లేదని,అన్నారం ప్రజలు కూడా ఇదంతా చెప్తున్నారని,సామాన్యులకు తెలిసిన విషయం కూడా పాలకులకు తెలియకపోవడం విడ్డూరమని అన్నారు.పెద్దపల్లి జిల్లా బిడ్డలు కాళేశ్వరం ప్రాజక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అవసరమైతే బరాజ్‌లను సందర్శించి రావాలన్నారు.కక్ష్యకట్టి సమాజాన్ని ద్వంసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రకృతి శిక్షిస్తుందని,ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఖతమైనట్లేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలి





టీబీ నిర్మూళనలో అందరూ భాగస్వాములు కావాలి..
టీబీ సూపర్వైజర్ ఎండీ రహీం

**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ) :** ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకోవాలని టీబీ సూపర్వైజర్ ఎండీ రహీం అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శకాలనీలో బస్తీ దవాఖానా ప్రాంగణంలో ఆయుష్మాన్ భారత్ టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ పాపారావు పర్యవేక్షణలో స్థానిక ఇంటిగ్రేటెడ్ హెల్త్ సెంటర్ (ఐహెచ్‌సీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శిభిరంలో షుగర్ టెస్టులు,హెచ్ఐవీ టెస్టులు ఎక్స్‌రేలు బీపీ చెకప్‌లు వంటి పరీక్షలు నిర్వహించగా సుమారు 250 మందికి పైగా వైద్య సేవలు అందించారు.డాక్టర్ ఆదిల్ సోహెల్ సహాయంతో ఓపికగా ప్రతి ఒక్కరిని పరీక్షించారు. అనంతరం టీబీ సూపర్వైజర్ ఎండీ రహీం మాట్లాడుతూ..టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి అని,ప్రజల్లో కావలసింది అవగాహన మాత్రమే అని,ఈ ఆరోగ్య శిభిరాల ద్వారా ముందస్తుగా రోగ నిర్ధారణ జరిగి,సమయానికి చికిత్స అందించడం ద్వారా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఆరోగ్యాన్ని తనిఖీ చేయించుకోవడం సంతోషకరమని తెలిపారు.టీబీ సూపర్వైజర్ ఎండీ రహీం నరేష్ కుమార్ మధుబాబు (టీబీ హెచ్‌బీ) గీతాలు (ఐసిటిసి కౌన్సిలర్) శ్రీనివాసులు రమ్య నాజిమ్మ వంటి ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ్,అర్బన్ హెల్త్ సెంటర్ స్టాఫ్ నర్స్ జ్యోతి రవికుమార్,ఆయుష్మాన్ భారత్ బీడీ ప్రతినిధులు ఆశా వర్కర్లు లక్ష్మి,రూప నాగవేణి అనురాధ స్థానికులు ఏర్వ కుమారస్వామి అదేట్ల బాలు దస బాలరాజ్ గోంత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఇంటి కళ సాకారం అయిన వేళ..

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో ఆనందం పంచుకున్న తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్





**చేగుంట,ఆగస్టు05 (సూర్యరేఖ)** చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామంలో నిర్మిస్తున్న 30 ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నో సంవత్స రాల తర్వాత ప్రతి పేదవాడి స్వంత ఇంటికళ నెరవేరుతున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక తాజా మాజీ సర్పంచ్ లబ్ధిదారులు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు మొజాంబిల్ కమిటీ సభ్యుడు శివరాజయ్య,సీనియర్ నాయకుడు ఆకులస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీలో మట్టిలో వెలసిన హనుమాన్ విగ్రహం

దర్శనంకోసం బారులు తీరిన భక్తులు..
ప్రత్యేక పూజలు చేసిన స్థానికులు



**రాజేంద్రనగర్,ఆగస్టు05 (సూర్యరేఖ):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ వద్ద గల ఇందిరాగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీలో మట్టిని చదును చేస్తున్న క్రమంలో హనుమంతుని విగ్రహం బయటపడింది.మట్టిలో హనుమంతుని విగ్రహం బయటపడడం,ఈ విషయం అంతటా వ్యాపించడంతో స్థానిక మహిళలు,చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఈ విగ్రహాన్ని చూడటానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. మహిళలు హనుమంతుని విగ్రహానికి పూజలు చేశారు. హిందూమతములో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆంజనేయుడుకి పూజలను నిర్వహిస్తారు. హనుమాన్ బజరంగబలి మారుతి అంజనిసుతుడు వంటి ఎన్నో పేర్లతో హనుమంతుని ఆరాధిస్తారు. దేశంలో హనుమంతుని గుడి లేని ఊరు బహు అరుదని చెప్పవచ్చు..స్థానికులు అక్కడే హనుమాన్ దేవాలయం కట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## మైలార్ దేవ్ పల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు05(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డినగర్ అంగన్ వాడీ కేంద్రం-2 అనిత టీచర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆగస్టు 1వ తేదీ నుంచి 7 వరకు బ్రెస్ట్ ఫీడింగ్ తల్లిపాల వారోత్సవాల ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు.తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని పలువురు వక్తులు తెలిపారు.తల్లిపాలలో శక్తి ఎక్కువగా ఉంటుందని మొదటి ఆరు నెలలు తల్లిపాలు పట్టించాలని,రెండు సంవత్సరాల తల్లిపాలు ఇవ్వాలని,ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషక ఆహారం తినిపించాలని,తల్లిపాలు చాలా శ్రేయస్కరమైందని తల్లిపాలు ప్రకృతి సాజన్ పుట్టిన గంటలోనే ముర్రుపాలు పట్టించాలన్నారు.ఈ ముర్రుపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని డబ్బాపాలు వద్దు అమ్మపాలు ముద్దు అంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షునిగా నవయువ యూత్ క్లబ్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. సూపర్వైజర్ పద్మజ,కోమల్,బిడబ్ల్యూఓ హిమ బిందు,అంగన్ వాడీ వెల్ఫేర్ సంగీత గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ క్యాంపును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా,ఆగస్టు05(సూర్య రేఖ):** పెద్దపెల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్లోని ఆధార్ కార్డు వివరాలను అప్డేట్ చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశామని ఆగస్టు 8 తేది వరకు నిర్వహిస్తామని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఓ ప్రకటనలో తెలిపారు.

## తిలక్ నగర్‌లో మాజీ కార్పోరేటర్ ఎండీ.ముస్తఫా ఇంట్లో మంత్రి విలేకరుల సమావేశం

బీఆర్ఎస్ పై ఘాటు విమర్శలు చేసిన
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గోదావరిఖని,ఆగస్టు05(సూర్య రేఖ):** స్థానిక తిలక్ నగర్ సెంటర్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నివాసంలో విలేకరుల సమావేశం జరగడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తన ప్రగాఢమైన ప్రసంగం ద్వారా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.బిఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి పాలనలోనే కూళేశ్వరంగా మారిందని ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు.కేసీఆర్ ఏకపక్ష,నియంత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైనింగ్ జరిగిందని మంత్రి ఆరోపించారు.నిపుణుల సలహాలను పక్కనపెట్టి మేడిగడ్డ,అన్నారం బ్యారేజ్లను నిర్మించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలను ఎడారిగా మార్చి నీటిని మెదక్,హైదరాబాద్ కు తరలించారన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే "చలో కన్నెపల్లి" కార్యక్రమం చేపట్టారని,వాస్తవాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు.కాళేశ్వరం కహానీలో బిఆర్ఎస్ అగ్ర నాయకత్వం తప్పులను కప్పి పుచ్చుకునేందుకే కాంగ్రెస్ పై చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,పీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్,పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్,నాయకులు బొమ్మక రాజేష్,సింహాచలం,పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్,నాయకులు మంద రమేష్,దేవిడ్,నర్సోజీ,మట్ట శివ,ఓంకార్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.





# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్!

ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.

# మృణాల్ ఠాకూర్‌తో ‘ధనుష్’ డేటింగ్?

పాపులర్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, ధనుష్ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కొద్దిరోజులుగా హిందీ బెల్ట్‌లో ఈ డేటింగ్ పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనంతటికి కారణం వీరిద్దరూ కొన్ని ఈవెంట్‌లలో సన్నిహితంగా కనిపించడమేనని చెప్పుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వారిద్దరూ కలిసి ఒక వేడుకలో కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆగష్టు 1న మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ పాల్గొన్నారు. పార్టీ వీడియోలో ధనుష్ ఆమె చేతిని పట్టుకుని ఆత్మీయంగా మాట్లాడుతున్న దృశ్యం ఒకటి వైరల్ అయింది. ఆపై మృణాల్ ఠాకూర్ నటించిన కొత్త సినిమా ‘సన్ ఆఫ్ సర్దార్ 2’ స్పెషల్ స్క్రీనింగ్‌కు ధనుష్ ప్రత్యేకంగా ముంబైకి వెళ్లారు. స్క్రీనింగ్ సమయంలో ధనుష్ చెవిలో మృణాల్ ఏదో గుసగుసలాడటం కనిపించింది. జులై 3న ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ బాలీవుడ్ సినిమా ‘తేరే ఇష్క్ మే’ షూటింగ్‌ను ముగించాడు. ఈ సందర్భంగా జరిగిన పార్టీకి మృణాల్ హాజరయ్యారు. అక్కడ కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. వారిద్దరితో పాటు తమన్నా భాటియా, కనికా ధిల్లాన్, భూమి పెడ్నేకర్ కూడా కనిపించారు. ఇలా పలు సందర్భాల్లో వారిద్దరూ కెమెరాలకు కనిపిస్తూ ఉండటంతో డేటింగ్ రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ధనుష్ గానీ, మృణాల్ గానీ ఈ పుకార్లపై అధికారికంగా స్పందించలేదు. నెటిజన్లు మాత్రం వీడియోలు షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. వారు ఒకరితో ఒకరు డేటింగ్ చేస్తున్నారని కనీసం వారికి అయినా తెలుసా..? అంటూ రూమర్స్ వ్యాప్తి చేసే వారికి పంచ్ డైలాగ్‌తో ఇచ్చాడు.



# బ్లాక్ కలర్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న దెయ్యం పిల్ల..

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడుదలైన “మసూద” అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె “మిస్టర్ పర్‌ఫెక్ట్”, “రభస”, “మొగుడు”, “రామయ్య వస్తావయ్య”, “మజ్ను” వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, “మసూద” సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో “మిస్ ఇండియా రన్నరప్”గా నిలిచింది, అలాగే “మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019” మరియు “మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019” టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. కుర్రాకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు మాత్రం పిచ్చెక్కిస్తున్నాయి.

# ‘ఓలే ఓలే’ పాట వచ్చేసింది.. మాస్ స్టెప్పులతో ఆకట్టుకున్న రవితేజ, శ్రీలీల

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘మాస్ జాతర’. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. కర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన ‘తు మేరా లవర్’ అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా ‘ఓలే ఓలే’ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. ‘ఓలే ఓలే’ పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళా రు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.



# ‘కూలీ’ విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ ‘ఖైదీ 2’ సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా ‘ఖైదీ’కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా ‘ఖైదీ 2’ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,